క్లుప్తంగా

ఆన్‌లైన్‌లో ఏకలవ్య పరీక్షకు హాల్‌టికెట్లు



ప్రిన్సిపాల్ రామ్‌భైరవ

వై.రామవరం: పి.యర్రగొండ ఏకలవ్య పాఠశాలలో 2వ తేదీన నిర్వహించనున్న ప్రవేశపరీక్షకు ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు సిద్ధంగా ఉన్నట్టు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భూరా రామ్‌భైరవ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు స్పందించి, తక్షణమే హాల్‌టికెట్లను డౌన్‌లోడు చేసుకోవాలని ఆయన కోరారు. ఆన్‌లైన్ లో హాల్‌టికెట్స్ కోసం twreiscet.apcfss.in, aptwgurukulam.ap.gov.in వెబ్‌సైట్లు ను సందర్శించాలని మరిన్ని వివరాల కోసం 9571424956, 6304101706 నంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అరకులోయటౌన్: అరకులోయ విద్యుత్‌శాఖ పరిధిలోని పట్టణంతో పాటు అరకు(అంజోడ) ఫీడర్ పరిధిలో కొన్ని ప్రాంతాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఈఈ ఏ.వి.ఎస్.ఎం.అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. అరకులోయ టౌన్‌షిఫ్, అరకు(అంజోడ) 11 కేవీ పరిధిలోని అరకులోయ, యండపల్లివలస, పానిరంగిని, రవ్వలగుడ, శరబగుడ గ్రామాల్లో స్తంభాల మార్పు నిమిత్తం రేపు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు గమనించి, సహకరించాలని కోరారు.

తిమ్మాపురంలో చోరీ

అడ్డతీగల: మండలంలోని తిమ్మాపురంలో బుధవారం ముమ్మన నందిబాబు అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడు నందిబాబు ఫిర్యాదు మేరకు అడ్డతీగల సీఐ నరసింహమూర్తి సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి ప్రధాన ద్వారాలు తొలగించి, లోనికి ప్రవేశించిన దుండగులు బీరువా పగలకొట్టి అందులోని రూ.50 వేలు నగదు, 10 కాసుల బంగారం పట్టుకుపోయినట్టు బాధితులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా బొంగరాలపాడు శివాలయంలో జరిగిన వేడుకలకు వెళ్లి తిరిగి వచ్చి చూడగా ఇంట్లో చోరీ జరిగినట్టు గుర్తించామని బాధితులు చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ నరసింహమూర్తి తెలిపారు.

సారా నిర్మూలతోనే గ్రామాలు సురక్షితం

దేవరాపల్లి: జీవితాలు నాశనం చేసే నాటు సారాను సమూలంగా నిర్మూలించి, గ్రామాలను రక్షించుకోవాలని చోడవరం ఎక్సైజ్ ఎస్ఐ ఎం.శేఖరం సూచించారు. మండలంలోని రైవాడ పంచాయతీ బేతపూడిలో నవోదయం 2.0లో భాగంగా కళా జాత ద్వారా అవగాహన కల్పించారు. నాటు సారా సేవించడం వల్ల కలిగే దుష్పరిణాలు, సంక్రమించే రోగాల గురించి ప్రజలకు వివరించారు. నాటు సారా తయారు చేయడం, విక్రయించడం చట్ట రీత్యా నేరమని, ప్రజలంతా దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. నాటు సారా ప్రభా వం ఉన్న అన్ని గ్రామాల్లో స్థానిక పెద్దలను సభ్యులుగా ఉంచి గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. వాటి ద్వారా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కొరువాడ, కొత్తభూమి గ్రామాల్లో..

కె.కోటపాడు: నాటుసారా సేవిస్తే వ్యాధుల బారిన పడతారని చోడవరం ఎక్సైజ్ ఎస్ఐ ఎం.శేఖరం తెలిపారు. మండలంలో కొరువాడ, కొత్తభూమి గ్రామాల్లో బుధవారం రాత్రి కళాజాత ద్వారా సారా తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శేఖరం మాట్లాడుతు నాటు సారా తయారు చేసే వారిపై కఠిన చర్యలను తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఎం.అప్పలనాయుడు పాల్గొన్నారు.

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



పోలీసుల అదుపులో సారా తరలిస్తున్న వ్యక్తి

నర్సీపట్నం: మాకవరపాలెం మండలం, బూరుగుపాలేనికి చెందిన యు. అడవులు అలియాస్ రాజుబాబు సారా తరలిస్తుండగా అప్పన్నదొరపాలెం వద్ద అదుపులోకి తీసుకున్నామని ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. అతని వద్ద నుండి 15 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

భక్తిశ్రద్ధలతో విశ్వశాంతి మహా యజ్ఞం

నర్సీపట్నం: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం సిటీ క్లబ్ వారు ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో విశ్వశాంతి మహా యజ్ఞం ఘనంగా నిర్వహించారు. యజ్ఞ గురువు మాఘన కృష్ణమూర్తి శాస్త్రి దంపతులచే హోమం జరిపించారు. సర్వదోష నివారణకు యజ్ఞం దోహపడుతుందని కృష్ణమూర్తి శాస్త్రి పేర్కొన్నారు. ఈ యజ్ఞ క్రతువులో 108 మంది దంపతులు పాల్గొన్నారు.

శంభో శంకర



దుంబ్రిగుడ మండలం కురిడి శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



అరడకోట ఆలయంలో భక్తుల కిటకిట



అరకు శివాలయంలో బారులు తీరిన భక్తులు



గుంజిరిసంత్‌లో శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



వి.ఆర్.పురంలో విద్యుత్‌దీపాలంకరణలో శివాలయం



కురిడిలో ప్రత్యేకాలంకరణలో మల్లికార్జునస్వామి



అంతర్ల వద్ద భక్తుల రద్దీ



జడేరు వాగు వద్ద శివాలయానికి పోటెత్తిన భక్తజనం



కురిడిలో గుమ్మడికాయతో తయారు చేసిన వినాయకుని ప్రతిమ



గూడెంకొత్తవీధిలో పూజలు చేస్తున్న భక్తులు



సొలభం గ్రామంలో నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అరకులోయటౌన్/ అనంతగిరి(అరకులోయటౌన్): జిల్లా వ్యాప్తంగా మహాశివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆలయాలన్నీ భక్తులతో కళకళలాడాయి. ఆలయాల సమీపంలో ఉన్న పుష్కరిణిలో భక్తులు పుణ్యస్నానాలాచరించారు. శైవక్షేత్రాల్లో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన కార్యక్రమాలు జరిగాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆలయాల్లో జాగరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలుప్రాంతాల్లో తిరునాళ్లు, జాతర్లు నిర్వహించారు. చిన్నారులు, యువకులు సందడి చేశారు. రాత్రంగా భజనలు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

డుంబ్రిగుడ: మండలంలోని కురిడి, అరకు, కించుమండ, డుంబ్రిగుడ చాపరాయి వద్ద బుధవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కురిడి గ్రామంలో రుద్రాక్షలతో ఏర్పాటుచేసిన శివలింగం, ఏనుగుల ప్రతిమలతో పాటు గుమ్మడికాయలతో ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమ ఆకర్షణగా నిలిచింది.



హుకుంపేటలో ప్రసాద పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జేసీ అభిషేక్ గౌడ,సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్

పెదబయలు: మండలంలోని అరడకోటలో నీలకంఠేశ్వర స్వామి వారిని ఘనంగా ఊరేగించారు. మండల కేంద్రంతో పాటు కిముడుపల్లి, చింతలవీధి, గుంజివాడ తదితర గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి.

ముంచంగిపుట్టు: మండలంలోని దార్రెల, చెరువుపాకల, పాతముంచంగిపుట్టు, కిలగాడ, జోలాపుట్టు, గుంజిరిసంత్ తదితర ప్రాంతాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి.

హుకుంపేట: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్యగుండంతో పాటు ఉక్కుర్బ, అండిభ, సంపంగిపుట్టు,అడ్డుమండ, చట్రాపుట్టు గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

గూడెంకొత్తవీధి: మండల కేంద్రంతో పాటు ఎర్రవరంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి.

జి.మాడుగుల: మండలంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. వంజరి, గడుతూరు, సంగులోయ గ్రామాల్లో జాతరలు నిర్వహించారు. గెమ్మెలి మత్స్యగుండంలో ఘనంగా పూజలు నిర్వహించారు. వనభరంగిపాడు సమీపంలోని మత్స్య పర్వతంలో ఉన్న నీటి గుండంలో కొలువైన మత్స్య దేవతలకు భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు.

చింతపల్లి: మండలంలోని అంతర్ల, మడిగుంట, బౌడ, వంగసార గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నసమారాధనలు జరిగాయి.

సీలేరు: సీలేరు, దుప్పులవాడ , దారకొండ గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి.

కొయ్యూరు: మండల కేంద్రంతో పాటుపెదమాకవరం, ఎం.మాకవరం, చింతలపూడి, వలసంపేట తదితర గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి.

ఎటపాక: మండల కేంద్రంతో పాటు గొల్లగూడెం, గన్నవరం, బుట్టాయిగూడెం, నెల్లిపాక, వెంకటరెడ్డి పేటలో పూజలు ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది.

వై.రామవరం: మండలంలోని పూతిగుంట పరమేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చినట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంతో పాటు జడ్డంగి, వాతంగి, వంచంగి, కిమ్మిలిగెడ్డ, బట్టావారి వీధి, లాగరాయి, లబ్బర్తి, కింద్ర, కిర్రాబు నదీ ప్రాంతాల్లో శివాలయాల్లోని మహాశివరాత్రి సందర్భంగా విశేష పూజలు జరిగాయి.



పూతిగుంట ఆలయం వద్ద భక్తులు



అంతర్లలో భక్తులతో కళకళలాడిన ఆలయం



కొయ్యూరులో పూజలు చేస్తున్న భక్తులు



రాజవొమ్మంగిలో పూజలు చేస్తున్న భక్తులు



పవనగిరి క్షేత్రంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం



సీలేరులో విద్యుత్‌దీపాలంకరణల శివాలయం



బుట్టాయిగూడెంలోని శివాలయంలో పూజలు



ఉక్కుర్థ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అడ్డతీగల: మండలంలోని డి.భీమవరం, అనిగేరు, రాయపల్లిలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. పవనగిరి క్షేత్రంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సం వైభవంగా జరిగింది. గంగవరం మండలం జడేరు వాగు వద్ద శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేలాదిగా భక్తులు తరలివచ్చినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వి.ఆర్.పురం: వడ్డిగూడెం, రేఖపల్లి తదితర గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు అంగ రంగ వైభవంగా జరిగాయి.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం



రాజేంద్రపాలెంలోని పోలింగ్ కేంద్రాన్ని శుభ్రం చేస్తున్న కార్మికుడు



రాజవొమ్మంగిలో పోలింగ్ సామగ్రి తీసుకొస్తున్న సిబ్బంది



రాజవొమ్మంగిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ, సీఐ సన్యాసినాయుడు



ముంచంగిపుట్టు చేరుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల సిబ్బంది



పెదబయలు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సెక్టార్ అధికారి మురళి, తహసీల్దార్ రంగారావు



ఎటపాకలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ సుబ్బారావు

కొయ్యూరు: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. ఇందులో భాగంగా కొయ్యూరు మండలంలోని రాజేంద్రపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో (89వ నంబర్‌గా) పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. ఈ కేంద్రంలో పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, ఇందులో 160 మంది ఓటు వేయనున్నట్టు పేర్కొన్నారు.

ముంచంగిపుట్టు: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-2లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని వెలుగు ఏపీడీ మురళి, తహసీల్దార్ నర్సమ్మ తదితరులు ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ఏఎస్ఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రం వద్ద పోలీసులతో ప్రత్యేక గస్తీని నిర్వహిస్తున్నారు. పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఆర్ఐ రవికుమార్,విఆర్వో రమేష్,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పెదబయలు: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా సెకార్ అధికారి డీఆర్‌డీఏ పీడీ మురళి, తహసీల్దార్ గుండేరు రంగారావు బుధవారం పరిశీలించారు. కేంద్రం పరిధిలో 80 మంది ఓటర్లు ఉన్నట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు.

రాజవొమ్మంగి: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక ఎంపీపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ను (పీఎస్ నెంబర్-9)తహసీల్దార్ సత్యనారాయణ, సీఐ సన్యాసినాయుడు బుధవారం పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రం పరిధిలో 670 మంది ఓటర్లు ఉన్నట్టు సెక్టోరల్ ఆఫీసర్, స్థానిక ఎంఈవో సూరయ్యరెడ్డి తెలిపారు. అధికారులుగా చక్రధర్, ప్రదీప్, నాని నియమితులైనట్టు చెప్పారు. బీఎల్వో, వీఆర్వో సూర్యకాంతం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు.

ఎటపాక: ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ కారం సుబ్బారావు బుధవారం పరిశీలించారు. సిబ్బందికి తగు సలహాలు సూచనలు చేశారు. మండలంలో మొత్తం 386 మంది ఓటర్లు ఉన్నట్టు తెలిపారు. పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు.

ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కోటవురట్ల: వరాహ నదిలో నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. తహసీల్దారు తిరుమలబాబు తెలిపిన వివరాల ప్రకారం.. గొట్టివాడ ఇసుక రీచ్ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా దాడి చేసి ఆరు ట్రాక్టర్లను సీజ్ చేశారు. వీటికి ఎటువంటి అనుమతి లేకపోవడంతో పోలీసు స్టేషన్‌కు అప్పగించినట్టు తహసీల్దారు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం రాట

బుచ్చెయ్యపేట: వడ్డాది శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవానికి గ్రామ పెద్దల సమక్షంలో పెళ్లిరాట వేశారు. కల్యాణానికి మహా శివరాత్రి పర్వదినాన పెళ్లి రాట వేయడం ఆనవాయితీగా వస్తోంది. మార్చి 9న అర్ధరాత్రి స్వామి కల్యాణానికి అంకురార్పణ, దొంగ పెళ్లి నిర్వహించి 14వ తేదీన నాగవల్లి వసంతోత్సవం వరకు కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తామని ధర్మకర్త, ఈవో శర్మ తెలిపారు.

వైభవంగా పోతురాజుబాబు తీర్థం

మాడుగుల: తాచేరు నది సమీపాన మామిడివారి కళ్లాల వద్ద వెలసిన పోతురాజుబాబు తీర్థాన్ని రైతులు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు పోతురాజుబాబును దర్శించుకున్నారు. భారీ అన్న సమారాధన, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఘనంగా పేరంటాల తీర్థ మహోత్సవాలు..

దేవరాపల్లి: దేవరాపల్లి శివారు ఒడ్డు చింతల కళ్లాల్లోని దేవుళ్లమ్మ పేరంటాలు, కొల్లివారి కళ్లాల్లో శ్రీనివాసమ్మ పేరంటాలు, తగరంపూడి వారి కళ్లాల్లో నాగమ్మ పేరంటాల తీర్థ మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఒడ్డు చింతల వారి కళ్లాల్లో జరిగిన జిల్లా స్థాయి ఎడ్ల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.



ఒడ్డు చింతల కళ్లాల్లో దేవుళ్లమ్మ పేరంటాలను దర్శించుకుంటున్న భక్తులు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

బుచ్చెయ్యపేట: మండలంలోని ఎల్‌బీపీ అగ్రహారంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైంది. సానబోయిన అప్పారావు ఈ పూరింట్లో నివశిస్తున్నారు. తన భార్యతో కలిసి పొలం పనులకు వెళ్లగా మంటలు చెలరేగాయి. ఇంటిపై భాగంలో ప్లాస్టిక్ కవరు కప్పి ఉండటంతో మంటలు లోపలికి వ్యాపించాయి. మంటలను అదుపు చేయడానికి స్థానికులు ప్రయత్నించారు. చోడవరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారొచ్చి మంటలు అదుపు చేశారు. సుమారు రూ. 2 లక్షల 50 వేల ఆస్తి నష్టం వాటిల్లినట్లు అప్పారావు తెలిపారు. ఫ్యాన్, బీరువా, బట్టలు, వంట సామగ్రి ప్రమాదంలో కాలి బూడిదయ్యాయి.



ప్రమాదంలో దగ్ధమైన పూరిల్లు

తీర్థ మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

మాడుగుల: ఘాట్‌రోడ్ జంక్షన్‌లో మోదకొండమ్మ పాదాల తీర్థం వచ్చే నెల 2వ తేదీన నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం తీర్థ మహోత్సవం పోస్టర్ విడుదల చేశారు. తీర్థం రోజు ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. మహిళా కోలాటం, నేల వేషాలు, కాట్వాడ్ రేస్ గుర్రాల పరుగు పందేలు, కబడ్డీ పోటీలు జరుగుతాయన్నారు.